# శబ్దరత్నాకరము

**బహుజనపల్లి సీతారామాచార్యులు**
చెన్నపట్టణపు బోధనాభ్యసనపాఠశాలయందు ఆంధ్రపండితులుగ నుండిన వారు

ఎమెస్కో

# ముందుమాట

శబ్దరత్నాకరము ప్రామాణికమైన తెలుగు  తెలుగు నిఘంటువు. మద్రాసు బోధనాభ్యసన పాఠశాలలో ఉపాధ్యాయుడూ, గొప్ప పండితుడూ, వైయాకరణుడూ అయిన బహుజనపల్లి సీతారామాచార్యులుగారు ఈ నిఘంటుకర్త. అకారాది క్రమంలో కూర్చిన ఈ నిఘంటువుకు ఆయన మంచి పీఠిక రాశారు. ఈ పీఠికలో తెలుగుసాహిత్య చరిత్రను సంగ్రహంగా వివరిస్తూ తెలుగుకవులను తరగతులుగా వర్గీకరించారు. నిఘంటువులోని ఆరోపాలన్నిటికీ కవి ప్రయోగాలను ఇచ్చిన తొలి తెలుగు నిఘంటువులలో అగ్రగణ్యమైన నిఘంటువు శబ్దరత్నాకరము. తరువాతి తెలుగు అకారాది నిఘంటువులన్నిటికీ మూలం ఇదే. దాదాపు నూటపాతిక సంవత్సరాలకింద కూర్చినప్పటికీ ఇప్పటికీ విద్యార్థులకూ, అధ్యాపకులకూ, సామాన్యవ్యవహర్తలకూ ఉపయోగకరంగా ఉంది.

తెలుగు కావ్యభాషను అర్థం చేసుకోవడంలో చక్కగా ఉపయోగపడడంతో పాటు, ఆయాపదాలను తెలుగుకవులు ఎలా, ఏయే అర్థాలలో, సందర్భాలలో ప్రయోగించారో తెలియజేసే ఈ నిఘంటువు తెలుగువారందరికీ ఎంతో ప్రయోజనకరమైనది.

గత వందేళ్లలో తెలుగుభాషలో మరెన్నో కొత్తపదాలు ఏర్పడ్డాయి. అట్లాగే వాడుకలో ఉండి ప్రాచీన కావ్య ప్రామాణిక ప్రయోగాలు కానివి కాని, నిఘంటుకర్త కన్నుగప్పి తప్పించుకొన్నవి కాని పదాలెన్నో ఉన్నాయి. నిఘంటువును ఉపయోగించుకొనే ఆధునికులకు వీటి అవసరమూ ఉంటుంది. అందువల్ల ఈ నిఘంటువులో అటువంటి పదాలను చేర్చడం జరిగింది. దీనివల్ల నిఘంటువుకు మరింత తాజాతనం ఏర్పడింది.

శబ్దరత్నాకరము నిఘంటువుకు ఒక చారిత్రిక విశిష్టత ఉంది. తెలుగు నిఘంటు చరిత్రలో ప్రత్యేకమైన స్థానం ఉంది. అందువల్ల నేటి అవసరాలకు ఉపయోగపడే కొత్త మాటలను చేర్చినప్పటికీ మూల గ్రంథ స్వరూపంలో ఎటువంటి

మార్పు వాంఛనీయం కాదు. అందుకే కొత్తగా చేర్చిన ఆరోపాల అక్షరాకృతి మూల నిఘంటు ఆరోపాల అక్షరాకృతికి భిన్నంగా ఉండేట్లు జాగ్రత్త తీసుకున్నాం. నిఘంటువును ఉపయోగించుకునేవారు అదనంగా చేర్చిన పదాలను తేలికగా గుర్తుపట్టగలుగుతారు.

తెలుగు చదువరులంతా ఈ నిఘంటువును మరింత ప్రయోజనకరంగా ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నాం.

**ఎమెస్కో విజయకుమార్**

# అ

**అ** ఒక యక్షరము. ఉభ. వై. అవ్య. 1. మఱియొకదాని లేమిని తెలిపెడిని; "కులప్రయుక్తమగుచున్న సనాతనధర్మ మిత్తెఱంగ." భార. విరా. ౧, ఆ. ("గీ. ఎవ్వరికిఁగాఁగ ధరణియు నెల్ల సుఖము, గోరెదము వారలందఱు వీరవచ్చి." ఇక్కడ వీరెవచ్చి అనియుండుట యుక్తమని తోఁచెడి. చూ, ఎ. భార. భీష్మ. ౧, ఆ.) – 2. తనంతట అనునర్థమును దెలిపెడి*; "ఉ. ఇమ్ముగ సర్వధర్మములు నీవయెఱుంగుదు." కళా. ౪, ఆ. – 3. బొత్తిగా అనునర్థమును దెలిపెడి*. "ఎ. గీ. కులము పాడినదపద లఁపఁడపతి." (తలఁపఁడ = తలఁపనేత లఁపఁడు.) భార. ఉద్యో. ౩, ఆ. – సం. వి. పుం. 1. విష్ణువు; 2. బ్రహ్మ; 3. శివుఁడు. (అ. ఇత్యాద్యేకాక్షర శబ్దములు తెనుఁగున వ్యస్తములుగాఁ బ్రయోగింపఁబడవు. అధర్మము, అనర్థము, ఇత్యాదులయందుండెడి అకారము అభావార్థకమైన నఞ్నందు నకారములోపింపఁగా శేషించినది). 4. కాలవిళంబము లేమిని దెలిపెడి. "సీ. వడిజిఙ్ఞ దిరిగి మ్రొగ్గెదు మదావళములుఁ దోన రూపఱిన యాధోరణులును." జై. ౫, ఆ.

**అఁజేట** దే. అవ్య. 1. వృత్తాంతము చెప్పుటను తెలుపును. "క. తామఁట తలఁపఁగ దల లఁట." భాగ. ౧౦, స్కం. ఉ. – 2. మహత్వమును తెలుపును. "క. ఐనను రావణుఁడఁట రిపుఁ, డానెలకువఁ జొచ్చిపొదివితఁట కయ్యమునం, జేనెత్తురుగాకుండఁగ, వానిం జంపితఁట తగదె వర్ణనసేయన్." నిర్వ. 2. ఆ.

**అంక** దే. వి. 1. ప్రక్క, పార్శ్వము. "సీ. అంతం తఁ బసిబిడ్డ లడ్డంబు నుడిసిన జంకించి మిన్నంకఁ జౌకళించు." భో. ౬, ఆ. – 2. అణక యొక్క రూపాంతరము.

**అంకకాఁడు** దే. విణ. (అంకము+కాఁడు.) చలము పట్టువాఁడు, చలపాది. "గీ. ఎలసియే ప్రొద్దుఁగను వొంద నీకమరుఁడు, కలహము నకంక కాఁడయి కాలు ద్రవ్వ్." ఆము. ౫, ఆ. (అంకశబ్దమునకు వృత్తి యందు చలమర్థమని యెఱుఁగవలెను. ఇదియొకానక కవిచే శ్లేషయందు గుఱుతుగల వాఁడనునర్థమునఁ బ్రయోగింపఁబడియున్నది. "చ. హిమకరుఁ డంకకాఁడు మధువెప్పుడు జాతి విరోధి." కవిక. ౩, ఆ.)

**అంకగణితం** వి. అంకెలను ఉపయోగించి లెక్కలు చేయడం, అంకెల లెక్క.

**అంకచండాలం** వి. రోత, మితి మీరిన అసహ్యం.

**అంకణము** వై. వి. 1. నలుచదరపుచోటు*; 2. తొట్టికట్టు, కక్ష్య. (అది యెన్ని యంకణముల యిల్లు?)

**అంకణా** వి. జమా ఖర్చుల పట్టీ, ఖాతా నిల్వల పట్టీ.

**అంకనం** వి. గుర్తు, చిహ్నం ముద్ర; ముద్రలు వేసే సాధనం, ముద్రలు వేయడం, ఉత్పాదక సంస్థ విశిష్టతను తెలిపే గుర్తు.

**అంకపత్రం** వి. అధికారముద్ర ఉన్న పత్రం.

**అంకపాళి** సం వి. ఈ. స్త్రీ. 1. కవుఁగిలి; 2. తిన్నె; 3. దాది.

**అంకపొంకములు** దే. వి. బ. (అంకము+పొంకములు.) 1. కోపము; 2. విరోధము. విణ. ఉగ్రము. (చూ, అంకా పొంకములు.)

**అంకము** ఉభ. దే. వి. ఆక్షేపము. "ఉ. పొంకపుఁ గావ్యలక్షణము పోక డెఱుంగక దిట్టకూళలై, కొంకక వంకరర్థములు గూర్చి సభాస్థలిఁ బ్రౌఢు లట్లుని, శ్శంకఁజరించుచున్ సుకవి సంఘము పల్కులమెచ్చకూరకే, యంకము సేయవచ్చు నలయయ్యల మున్ను గఁబ్రస్తుతించెదన్." మై. ౧, ఆం. – సం. అ. పుం. 1. అంకె; 2. ఒడి; 3. గుఱుతు; 4. చోటు;